TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 219 | శనివారం 01-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## పీఎం కిసాన్ పథకం.. మరో ఐదేళ్లు



2లో

## భోగాపురానికి ఎయిరిండియా షెడ్యూల్ ప్రకటన



ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్న భోగాపురం ఎయిర్‌పోర్టులో ఆగస్టు 17 నుంచి విమానాల రాకపోకలు మొదలవుతాయి. ఈ నేపథ్యంలో ఎయిరిండియా అక్టోబర్ 24 వరకు ఫ్లైట్ షెడ్యూల్‌ను ప్రకటించింది. హైదరాబాద్-భోగాపురం మధ్య రోజుకు 5 సర్వీసులు, బెంగళూరు-భోగాపురం మధ్య రోజుకు రెండు సర్వీసులతో పాటు, ఆది, శుక్రవారాలు మినహా మిగిలిన 5 రోజులు మరో సర్వీసును నడుపుతామన్నారు. విజయవాడ-భోగాపురం మధ్య రోజుకు 4 సర్వీసులు నడపనున్నట్లు ఎయిరిండియా తెలిపింది.

## బొత్స అయినా జగన్‌కి హితవు చెప్పాలి!:


మంత్రి నిమ్మల రామానాయుడు



కాకినాడ: జగన్ పాలనలో పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యమైందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలవరం ఎడమ కాల్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కాకినాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి దానయ్య మృతిచెందితే జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు.

2లో

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను త్వరగా బదిలీ చేయాలి: హైకోర్టు



హైదరాబాద్: హైడ్రా , శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. లోతుకుంట భూముల వ్యవహారంలో ఇటీవల ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌ను హైకోర్టు కోరిన విషయం తెలిసిందే.

2లో



# ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సీఎం దృష్టి


## టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత

**డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ**

**స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు**

**అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని



## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

- ఆగస్ట్ చివరలో నిర్మాణాలకు శ్రీకారం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



2లో

## గిన్నిస్ బుక్‌లో మన 'భోగాపురం' థింసా నృత్యం



13 వేల మంది గిరిజన బాలికలు ఏక కాలంలో ప్రదర్శించిన థింసా నృత్యం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదయ్యింది. ?భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ప్రతినిధులు ప్రత్యక్షంగా వీక్షించి రికార్డు సర్టిఫికెట్‌ను ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణికి అందించారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా ఈ వేడుకను నిర్వహించారు. ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీ (్రవీ వీశీఙఱ)కి ఈ సాంప్రదాయ నృత్యంతో ఘన స్వాగతం పలకనున్నారు.

## బిఆర్‌ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత


# చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి

# అభిమాన నాయకుడు మరణంతో విషాదం

**వరంగల్, జూలై 31:** తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు.

### రైతు బాంధవుడిగా చిరస్మరణీయ సేవలు

- దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నర్సంపేటకు తీసుకొచ్చారు
- పాకాల సరస్సును నింపి నియోజకవర్గానికి సాగునీటి వరం అందించారు
- మాధన్నపేట వాగుపై సిద్ధం నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి
- రైతు బాంధవుడిగా ప్రతి ఒక్కరి మనసులో చిరస్థాయిగా నిలిచిన సుదర్శన్ రెడ్డి



"అధికారంలో ఉన్నామా లేదా అనేది కాదు? ప్రజలకు ఏమి చేశామనేదే ముఖ్యం అనే భావనతో పనిచేసిన నాయకుడు"

- పెద్ది సుదర్శన్ రెడ్డి

- ఈ నెల 26న తీవ్రమైన గుండెపోటు రావడంతో హనుమకొండలోని రోహిణి
- ఆసుపత్రిలో చేరిక ప్రాథమిక చికిత్స అనంతరం యశోద
- ఆసుపత్రికి తరలింపు కేటీఆర్, హరీష్ రావు దగ్గరుండి హైదరాబాద్‌కు
- తరలింపు గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 12.51కి కన్నుమూత

ప్రజల కోసం పనిచేసిన రైతు బాంధవుడు

(1966 - 31-07-2026)

### ఉద్యమంలో ముందుండి..

- కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లో చేరి కేసీఆర్ వెంట నడిచిన నిబద్ధత గల నేత
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన మొదటి వరుస నాయకుడు
- వరంగల్ ప్రకాష్‌రెడ్డిపేటలో ప్రపంచ స్థాయి భారీ బహిరంగ సభకు అధ్యక్షత వహించిన నాయకుడు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో టిఆర్ఎస్ నిర్వహించిన అన్ని ప్రధాన సభల బాధ్యతలు చేపట్టిన నేత
- ఎలక్ట్రిసిటీలో జరిగిన టిఆర్ఎస్ భారీ సభ నిర్వహణ కూడా ఆయనదే

పెద్ది అకాల మరణం వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది. ఆయన మృతికి ఉమ్మడి వరంగల్‌తో పాటు యావత్ తెలంగాణ ప్రజలు సంతాపం తెలియజేస్తూ తమ నివాళులు అర్పిస్తున్నారు.

2లో

## తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల కేసీఆర్ సంతాపం

పార్టీ అండగా ఉంటుందని చెప్పిన బీఆర్ఎస్ అధినేత



2లో

## ఉద్యమ సహచరుడిని కోల్పోయా

పెద్ది మృతికి హరీష్ సంతాపసం

ఉద్యమ సహచరుడు, సోదరుడు, మంచి మనసున్న మనిషి పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి,




2లో

## నిబద్ధత కలిగిన ఉద్యమనాయకుడు పెద్ది



2లో

## మీ కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరు



- భోగాపురం విమనాశ్రాయం ప్రారంభానికి సిద్ధం
- జగన్‌కు ఎంపి పల్లా శ్రీనివాసరావు హెచ్చరిక

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరోసారి విరుచుకుపడ్డారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రాకు మణిహారమని గుర్తు పెట్టుకో జగన్ అని అన్నారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. అభివృద్ధిని చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు. కేవలం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ఆటంకం కలిగించేందుకే విశాఖకు జగన్ వచ్చారని ఆరోపించారు. కుతంత్రాలతో అభివృద్ధిని ఆపలేరని పల్లా అన్నారు. రానున్న కాలంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుందని వెల్లడించారు. గాజువాక నుంచి125, జిల్లా మొత్తం 5000 వేల బస్సుల్లో 5 లక్షల మంది ప్రజలు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రత్యేకంగా దర్శించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టును నిర్మించడం వల్ల అంతర్జాతీయంగా వ్యాపారస్థులు ఉత్తరాంధ్రకు రావడం అలాగే పరిశ్రమలు స్థాపించడానికి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.

2లో

ప్రజా దివాస్ TGTEL/25/A0827 తెలుగు దినపత్రిక



# సంపాదకీయం

## సింహాసనం వణికింది!







ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న నియంతను ఒక హాస్యాస్పదమైన కేతిగాడిగా చూపించడం ద్వారా నియంతల గురించి ప్రజల్లో పేరుకుపోయిన భయాన్ని తొలగించడానికే తాను 'ది గ్రేట్ డిక్టేటర్' సినిమా తీశానన్నాడు చార్లీ చాప్లిన్. ఢిల్లీలో బొద్దింకలూ అదే పని చేశాయి. నియంతలు కూడా భయపడతారు. దిగివస్తారు. వెనక్కి తగ్గుతారు. అవసరమైతే తమ మంత్రులను కూడా బలి ఇస్తారు.

ఇంతకాలం ఒక నారటివ్‌ను మన చేత నమ్మించారు: భారత ప్రధాని సర్వశక్తిమంతులు, సర్వజ్ఞులు. వారు అనుకున్నదే జరుగుతుంది. ఎంతటివారైనా వారి పాదాక్రాంతం కావాల్సిందే. వారు హిమాలయాలంత ఎత్తులో ఉంటే, దేశంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తూర్పు కనుమల్లోని చిన్న గుట్ట మాత్రమే. ప్రజాస్వామ్యానికి మూడు మూలస్తంభాలైన న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు, అనధికారికంగా నాలుగో స్తంభంగా భావించే మీడియా-- అన్నీ వారి కనుసన్నల్లోనే కదులుతున్నాయనే భావనను ప్రజల్లోకి నెట్టారు. ఈ భావన ఎంత బలంగా మారిందంటే... ప్రజాస్వామ్యం ఉందా లేదా అన్న ప్రశ్న కంటే, అధికారాన్ని ఎదిరించడం సాధ్యమా కాదా అన్నదే అసలు ప్రశ్నగా మారిపోయింది. షాహీన్ బాగ్ వచ్చింది, వాళ్లను పాకిస్థానీయులన్నారు. రైతులు ఉద్యమించారు, వాళ్లను ఖలిస్థానీయులన్నారు. మహిళా రెజ్లర్లు న్యాయం అడిగితే, వారి మీదే నిందల దాడులు చేశారు. ఈ ఉద్యమాలన్నీ ప్రజాస్వామ్యానికి అవసరమైన ప్రశ్నలనే లేవనెత్తాయి. కానీ వాటికి ఒక పరిమితి ఉంది. కాబట్టి వాటి మీద ఒక నిర్దిష్ట ప్రయోజనాలున్న సామాజికవర్గాల ఉద్యమాలంటూ ముద్ర వేయగలిగారు. ఆ విధంగా ఈ ఉద్యమాలను మిగతా సమాజం నుంచి వేరు చేయడం అధికారానికి సులభమైంది.

కానీ బొద్దింకల ఉద్యమం ఆ వ్యూహాన్ని తలకిందులు చేసింది. ఇది ఒక సామాజిక వర్గం ఉద్యమం కాదు. ఒక మత ఉద్యమం కాదు. కుల ఉద్యమం కాదు. ఇది పిల్లల ఉద్యమంగా మొదలై క్రమంగా తల్లిదండ్రుల ఉద్యమంగా విస్తరించింది. చివరికి, దేశం మొత్తం తన పిల్లల భవిష్యత్తు గురించి ప్రశ్నించే ఉద్యమంగా మారింది.

బొద్దింక అన్న అవమానాన్ని వాళ్లు ఆత్మగౌరవంగా మార్చుకున్నారు. "పిల్లలు ఏం చేస్తారు?" అన్న చిన్నచూపును "పిల్లలు ఏదైనా చేయగలరు" అనే సత్యంగా మార్చారు. అమ్మాయిలు ఢిల్లీ వీధుల్లో నిలబడి గోదీ మీడియాను ప్రశ్నిస్తారని ఎవరూ ఊహించి ఉండరు. "మమ్మల్ని పాకిస్థానీయులంటున్నారు. పాకిస్థాన్ వెళ్లి బిర్యానీలు తిన్నవాళ్లు ఎవరు?" అని వాళ్లు అడిగారు. ఆ ఒక్క ప్రశ్నలోనే ఎన్నో సంవత్సరాల రాజకీయ ప్రచారానికి సమాధానం ఉంది. "మేము నమ్మే దేవుని ఆలయాలను మూసివేశారు. కానీ అల్లా ఇంటినీ, గురుద్వారాలనూ మా కోసం తెరిచి ఉంచారు" అని హిందూ సమూహం చెబుతుందని ఎవరూ ఊహించి ఉండరు. మతాన్ని రాజకీయ ఆయుధంగా ఉపయోగించే వారికి అది చాలా అసౌకర్యకరమైన వ్యాఖ్య.

ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి దళితుడా కాదా అని ప్రజలు చూడలేదు. అతను తమ సమస్యను పరిష్కారం దిశగా తీసుకెళుతున్నాడా లేదా? అన్నదే చూశారు. ఇది చిన్న విషయం కాదు.

నీట్ ప్రశ్న పత్రాల లీక్ నుంచి మొదలైన డిమాండ్ మరింత పెద్దదైంది. "కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి. ప్రభుత్వం ఇంకా బెట్టుచేస్తే, ప్రధానమంత్రి రాజీనామా చేయాలని కూడా అడగగలం" అన్న స్థాయికి ఉద్యమం చేరింది. అదే కీలక మలుపు. గత పన్నెండు సంవత్సరాల్లో ఏ పార్టీ అయినా, ఏ సంఘమైనా, ఏ ఉద్యమమైనా సింహాసనాన్ని ఈ స్థాయిలో భయపెట్టిందా? బహుశా లేదు. ఇప్పుడు సింహాసనం బెదిరింది. ముప్పు తన వైపుకే వస్తున్నప్పుడు, ఒక మంత్రిని వదిలించుకోవడం మంచిదని సింహాసనం భావించింది.

ఢిల్లీలో విద్యార్థినులు ఫైజ్ అహ్మద్ ఫైజ్ గీతాన్ని పాడుతూ తిరిగారు. "కిరీటాలు గాల్లో ఎగురుతాయి. సింహాసనాలు పక్కకు ఒరుగుతాయి". ఆ గీతం తన ప్రభావాన్ని కోల్పోలేదు. ఎందుకంటే చరిత్రలో ఏ సింహాసనమూ శాశ్వతం కాదు. మాయల ఫకీరు ప్రాణం ఎక్కడుందో ప్రజలకు ఇప్పుడు తెలిసిపోయింది. అది ఒక మంత్రిలో లేదు. అది ఒక పార్టీ కార్యాలయంలో లేదు. అది ప్రజల భయంలో ఉంది. ఆ భయం పోయిన రోజు... మాయల ఫకీరు శక్తులన్నింటినీ కోల్పోతాడు. ఈ ఉద్యమం మరో ముఖ్యమైన విషయాన్ని కూడా నిరూపించింది. నాయకుడు అన్నీ తాను కాకూడదు. ప్రజలు ఉద్యమించేలా చేయాలి. ఇది సీట్ల కోసం, పదవుల కోసం, కూటముల కోసం పరస్పరం తగువులాడుకుంటూ రోజురోజుకూ బలహీనపడుతున్న విప క్షాలకు ఒక గుణపాఠం. ప్రజల సమస్యలను ముందుకు పెట్టండి. ప్రజలను వీధుల్లోకి తీసుకురండి. ప్రజలకు నాయకత్వం అప్పజెప్పండి. అదే ప్రజాస్వామ్యం.

ఒక మంత్రిని తప్పించినంత మాత్రాన నీట్ పరీక్షా వ్యవస్థ మారలేదు. కార్పొరేట్ విద్యా సామ్రాజ్యం కూలిపోలేదు. ప్రశ్న పత్రాల లీకేజీలకు శాశ్వత పరిష్కారం రాలేదు. అయినప్పటికీ ఇది ఒక మహత్తరమైన విజయమే! ఎందుకంటే, నిరాశతో నిండిన వాతావరణంలో, అధికారాన్ని ప్రశ్నించడం సాధ్యమేనని ఇది నిరూపించింది.

ఈ విజయం ఒక్కరోజులో రాలేదు. సర్ ప్రక్రియతో ఓ జ్ఞాని దేశంలో బోలెడంత అభాసుపాలయ్యారు. ప్రజా సమస్యల్ని లేవనెత్తేవారిని బొద్దింకలంటూ ఇంకో న్యాయమూర్తి సూర్యకాంతులు వెదజల్లారు. అలా తిట్టు నుంచి బొద్దింకల పార్టీ పుట్టింది. జనం నవ్వారు. "ఇదో పిల్లల వ్యవహారం" అన్నారు. అప్పుడు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వాళ్ల చేతికి నీట్ ప్రశ్న పత్రాల లీక్ అనే ఆయుధాన్ని అందించారు.

అభిజిత్ దీప్కే దాన్ని వరంగా చూశాడు. కళ్లకు అద్దుకున్నాడు. విద్యార్థుల ఆగ్రహాన్ని ఉద్యమంగా మార్చాడు. ఆ తరువాత లద్దాఖ్ ఉద్యమ నాయకుడు, ప్రజా శాస్త్రవేత్తగా పేరుగాంచిన సోనమ్ వాంగ్‌చుక్ రంగంలోకి వచ్చాడు. ఆయన ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులూ జంతర్ మంతర్ వైపు చూడటం మొదలుపెట్టారు. పిల్లల ప్రశ్న తల్లిదండ్రుల ప్రశ్నగా మారింది. తల్లిదండ్రుల ప్రశ్న దేశ ప్రశ్నగా మారింది. మధ్య ఆసియాలో అరబ్ స్ప్రింగ్. శ్రీలంకలో ప్రజా తిరుగుబాటు. నేపాల్‌లో జెన్--జీ. మన దేశంలో కాక్రోచెస్. పేరేదైనా కావచ్చు.

## మీ కుతంత్రాలతో
# అభివృద్ధిని అడ్డుకోలేరు

మొదటిపేజీ తరువాయి

బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రావడం వల్ల ఎన్నో పరిశ్రమలు వచ్చాయని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్ర.. స్వర్ణాంధ్ర బాటలో వెళ్లి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందన్నారు. ఇకపై ఉద్యోగరీత్యా, వ్యాపారరీత్యా ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగుతాయని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# బొత్స అయినా జగన్‌కి హితవు చెప్పాలి!:

మొదటిపేజీ తరువాయి

"సీదిరి అప్పలరాజు కుమారుడిని కాపాడుకుందామని అనేక తప్పులు చేశారు. నిందితుడిని కాపాడుతూ జగన్ ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారు? ఈ విషయంలో వైకాపా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఎందుకు మౌనంగా ఉన్నారు? ఆయన అయినా జగన్‌కి హితవు చెప్పాలి. అప్పలరాజుకు పరామర్శ పేరుతో బలప్రదర్శన నిర్వహించారు. మహిళా ఎస్సైపై వైకాపా నేతల దాడి హేయమైన చర్య. జైలు వద్ద జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి. దానయ్య కుటుంబానికి ఆయన క్షమాపణ చెప్పాలి. భోగాపురం విమానాశ్రయాన్ని జగన్ వ్యతిరేకించారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదు. మోదీ-చంద్రబాబు సారథ్యంలో ఎయిర్‌పోర్టు సిద్ధమైంది" అని నిమ్మల రామానాయుడు అన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను త్వరగా బదిలీ చేయాలి: హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి.

హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు అందులో పేర్కొంది. వివాదాస్పద ఆస్తిలోకి యంత్రాలు, సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని తెలిపింది. రంగనాథ్‌ను వీలైనంత త్వరగా బదిలీ చేయాలని.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని సీఎస్‌కు సూచించింది. టాటా మోహన్‌రావు కేసులో సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఈ సందర్భంగా ఉదహరించింది. చట్టపాలన మాత్రమే కొనసాగాలని.. వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి మరణ శాసనం అవుతుందని పేర్కొంది.

# పీఎం కిసాన్ పథకం.. మరో ఐదేళ్లు

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తోన్న పీఎం-కిసాన్ పథకాన్ని మరో ఐదేళ్లు (2030-31 ఆర్థిక సంవత్సరం వరకు) పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకోసం రానున్న ఐదేళ్లకు గాను రూ.3.15 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

ఐదేళ్లలో 5000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన'కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.5070 కోట్లు కేటాయించింది. ఖేలో ఇండియాకు రూ.29వేల కోట్లు, సముద్ర మంథణ్ పథకానికి రూ.84వేల కోట్లు, సొరంగాల నిర్మాణం కోసం రూ.9779 కోట్లు కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.

# ఇందిరమ్మ టవర్స్‌కు
## టెండర్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూలై3: ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ప్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

# భారీ వర్షాలతో ముందస్తు జాగ్రత్తలు

**గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం**

**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడి**

గోదావరి వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాత్రికి ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. సుమారు 10 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే, రేపు సాయంత్రానికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. సుమారు 13 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల ఉండొచ్చని అంచనా వేశారు. జిల్లాలోని 19 మండలాలపై వరద ప్రభావం ఉందని కలెక్టర్ వెల్లడించారు. సెంట్రల్ డెల్టా పరిధిలోని 16 - 17 మండలాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 32 లంక గ్రామాలు వరద ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని చెప్పారు. బోట్లు, లైఫ్ జాకెట్లు, సహాయక బృందాలు సిద్ధంగా ఉన్నాయని, వరద ప్రభావం నేపథ్యంలో జిల్లా అధికారుల సెలవులను మూడు, నాలుగు రోజుల పాటు రద్దు చేసినట్లు తెలిపారు. నీటిమట్టం అంతకంతకూ పెరుగుతున్నందున గోదావరిలోకి ఎవరూ దిగవద్దని ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పడవ ప్రయాణాలపై తాత్కాలిక ఆంక్షలు విధించామని, ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు.

# నకిలీ ఎరువులు కొని మోసపోవద్దు

**లైసెన్స్ పొందిన డీలర్ల వద్దే కొనండి**

**రైతులకు వ్యవసాయ శాఖ హెచ్చరిక**

తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లోని రైతులు.. నకిలీ ఎరువులు కొనుగోలు చేసి.. ఇబ్బంది పడుతున్నట్లు వ్యవసాయశాఖకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ వెంటనే అప్రమత్తమైంది. దాంతో రైతులకు కీలక సూచనలు చేసింది. నకిలీ డీఏపీ ఎరువులు కొనుగోలు చేయవద్దని రైతులకు స్పష్టం చేసింది. లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే ఎరువులు కొనాలని సూచించింది. ఎరువులు కొనుగోలు చేసిన తర్వాత.. బిల్లు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచుకోవాలని విజ్ఞప్తి చేసింది. తక్కువ ధర పేరుతో ఎరువులు కొని మోసపోవద్దని రైతులకు తెలంగాణ వ్యవసాయ శాఖ వివరించింది. రహదారి పక్కన, లారీల్లో విక్రయించే ఎరువులు కొనవద్దని రైతులకు విజ్ఞప్తి చేసింది. అలాగే ఎరువుల సంచిపై తయారీ, గడవు తేదీలతోపాటు ఎంఆర్‌పీ వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని రైతులను కోరింది. అనుమానాస్పద ఎరువుల బస్తాలను గుర్తిస్తే.. వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించింది. తక్కువ ధర పేరుతో మోసాలకు గురికావద్దని రైతులను హెచ్చరించింది. జిల్లాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలను వ్యవసాయ శాఖ ముమ్మరం చేసింది.

నకిలీ ఎరువుల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించింది. అప్రమత్తతే రైతుల పెట్టుబడికి రక్షణ అని స్పష్టం చేసింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ

## బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది కన్నుమూత

మొదటిపేజీ తరువాయి

**చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి**

**అభిమాన నాయకుడు మరణంతో విషాదం**

వరంగల్,జూలై31: తెలంగాణ ఉద్యమ కెరటం, కేసీఆర్ ప్రధాన అనుచరుడు, నర్సంపేట రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రైతు బాంధవుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసి అందరి మన్ననలు పొందిన ఉద్యమ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరు. ఈ వార్తను నర్సంపేట ప్రజలే కాదు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నెల 26న తీవ్రమైన గుండెపోటు రావడంతో వెంటనే హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మరో మాజీ మంత్రి హరీశ్ రావు దగ్గరుండి హైదరాబాద్‌కు తరలించారు. గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున ఉదయం 12 గంటల 51 నిమిషాలకు కన్నుమూశారు. తమ అభిమాన నాయకుడు, ఉద్యమ సారథి పెద్ది సుదర్శన్ రెడ్డి ఇకలేరనే విషయాన్ని నర్సంపేటతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు నమ్మలేకపోతున్నారు. పెద్ది అకాల మరణం వరంగల్ జిల్లాలో విషాదాన్ని నింపింది. ఆయన మృతికి ఉమ్మడి వరంగల్‌తో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ నివాళులు అర్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం నుంచి జడ్పీటీసీగా గెలుపొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నేత కేసీఆర్ వెంటే నడిచారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ది సుదర్శన్ రెడ్డి మొదటి వరుసలో నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ సాధన కోసం ప్రపంచ స్థాయిలో రికార్డు సృష్టించిన భారీ బహిరంగ సభను వరంగల్‌లోని ప్రకాశ్‌రెడ్డిపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రధాన సభల బాధ్యతలను ఉద్యమ నేత కేసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డికే అప్పగించేవారు. ఏల్కతుర్తిలో జరిగిన టీఆర్ఎస్ భారీ సభ కూడా ఆయన నిర్వహణలోనే జరిగింది.

అధికారంలో ఉన్నామా లేదా అనేది కాదు? ప్రజలకు ఏమి చేశామనేదే ముఖ్యం అనే భావనతో పనిచేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి. 2014లో నర్సంపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి, పాకాల సరస్సును నింపి నర్సంపేట ప్రజల గుండెల్లో రైతు బాంధవుడిగా చిరస్మరణీయమైన ముద్ర వేశారు. మాదన్నపేట వాగుపై సిద్దాం నిర్మించి, నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేశారు. రైతు బాంధవుడిగా సుదర్శన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మనసులో చెరగని ముద్ర వేశారు.

# తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

మొదటిపేజీ తరువాయి

పెద్ది మృతితో తానొక ఆప్త మిత్రున్ని ఉద్యమ సహచరున్ని కోల్పోయానని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు పెద్ది అభిమానులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది... కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతితో తన సంతాపాన్ని ప్రకటించారు. ఉద్యమ సహచరున్ని, ఆప్త మిత్రున్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్ది మరణం పట్ల కేసీఆర్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో, వరంగల్లు జిల్లా ఉద్యమంలో, తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ మనోవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం కొనసాగిస్తూ సాగించిన రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు. పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కేసీఆర్ గారు కొనియాడారు. ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధి లోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. పార్టీ పట్ల అత్యంత విధేయతతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు ఒత్తిళ్లు, నాన్-బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకుంటాయని అన్నారు. పెద్దిని కోల్పోయి శోక తప్త హృదయులై ఉన్న భార్యాపిల్లలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అధినేత సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులకు, కేసీఆర్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఉద్యమ సహచరుడిని కోల్పోయా

**పెద్ది మృతికి హరీష్ సంతాపసం**

మొదటిపేజీ తరువాయి

విషాదానికి గురిచేసిందని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో మృత్యువును జయించి తిరిగి వస్తారనే ఆశతో మనమంతా ఎదురుచూశాం. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్తను జీర్ణించుకోవడం ఎంతో కష్టంగా ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని జీవితాంతం నిలబెట్టిన పోరాట యోధుడిగా, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సోదరుడిగా పెద్ది సుదర్శన్ అన్న ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతారని హరీశ్‌రావు అన్నారు. ఆయన మన మధ్య లేకపోవడం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ సమాజానికి తీరని లోటు అని వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా నాకు ఒక ఉద్యమ సహచరుడిని, ఆత్మీయ సోదరుడిని కోల్పోయిన బాధ ఇది అని అన్నారు. పెద్ది సుదర్శన్ అన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ? వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని హరీశ్‌రావు తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. పెద్ది అన్నకు జోహార్లు తెలిపారు.

# నిబద్ధత కలిగిన ఉద్యమనాయకుడు పెద్ది

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ఉద్యమ సహచరుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి, విషాదానికి గురిచేసిందని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు వస్తారనే ఆశతో ఎదురుచూశాం.. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్త ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని కేటీఆర్ అన్నారు. ఉద్యమ ఆశయాలను జీవితాంతం నమ్మి, ప్రజల పక్షాన నిలబడి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఎప్పటికీ గుర్తుండిపోతారని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం భారత రాష్ట్ర సమితి పార్టీకి మాత్రమే కాదు, తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఆయన చూపిన నిబద్ధత, సేవా తపన, ఉద్యమ స్ఫూర్తి పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కేటీఆర్ ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు.

# ఎల్ నినో ప్రభావంపై అవగాహన కల్పించాలి

**- రైతులను క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు కలవాలి**
**- ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి**
**- తెలంగాణ జలసిరి కింద ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో ఇంకుడు గుంతల కోసం ఏర్పాట్లు చేయాలి**
**- ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తి చేయించాలి**



రాజన్న సిరిసిల్ల, జూలై -31ప్రజా దివస్

ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షఎల్ నినో ప్రభావంపై ప్రజలు, రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, హౌసింగ్ ఏఈలు, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో సాగు విస్తీర్ణం, ప్రస్తుతం ఏ ఏ పంటలు వేశారో ఆరా తీశారు. అన్ని మండలాల్లో భూగర్భ జలాల పరిస్థితిపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. వాటికి కావలసిన అన్ని విత్తనాలు, మొక్కలు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సంయుక్తంగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం రైతులకు అవగాహన సమావేశాలు మరిన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి కార్యాలయంలో ఉండాలి ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో తెలంగాణ జలసిరి కింద జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రెసిడెన్షియల్, ఇతర విద్యాలయాల్లో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి.. పనులు మొదలు పెట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలో అన్ని భవనాలు, ఇండ్లలో ఇంకుడు గుంతలు నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన భవనాల అనుమతిలో ఇంకుడు గుంతలు ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు బోర్ వెల్స్ రీచార్జ్ పనులు ముమ్మరంగా చేయించాలని తెలిపారు. భూ గర్భ జలాల లభ్యత, భవిష్యత్తు అవసరాలపై రైతులకు వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సంయుక్తంగా అవగాహన కల్పించి.. ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పంట కుంటలు (పామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్) పూర్తి చేయాలని ఆదేశించారు. వాన నీటిని సంరక్షిస్తే భవిష్యత్ లో ఎంతో మేలు చేకూరుతుందని, భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, ప్రారంభమైన నిర్మాణాలు, పూర్తయిన ఇండ్ల వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. రెండో దశలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను ఆరా తీశారు. ఇండ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ సామగ్రి అందుబాటులో పెట్టడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ. సహకారం అందించాలని సూచించారు. ప్రతి ఇంటి నిర్మాణం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి జయశీల అధికారులు ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: డీఎస్పీ శ్రీనివాసులు**
**- పత్రాలు లేని 39 ద్విచక్ర వాహనాల గుర్తింపు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సూచన**

కొనరావుపేట మండలం వట్టిమల్ల / జూలై 31 ప్రజాదివాస్



జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొనరవుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి గ్రామం, కమ్మరిపేట తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 39 ద్విచక్ర వాహనాలను పోలీసులు గుర్తించారు. సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా అనుమానిత వ్యక్తులను తనిఖీ చేసి, వారి కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, కొత్తగా ప్రాంతాల్లోకి వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు ఆశ్రయం పొందుతున్నారా అనే అంశాలను గుర్తించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. స్వీయ రక్షణ కోసం గ్రామాలు, కాలనీల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. భద్రతా పరమైన అంశాలు, నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ప్రజా జీవనానికి భంగం కలిగించే లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్ఐలు ప్రశాంత్ రెడ్డి, రమేష్, మోతీలాల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవాలందించడం అభినందనియం.

**- ఉద్యోగ విరమణ పొందుతున్న అదనపు ఎస్పీ(అడ్మిన్) చంద్రయ్య కి ఘన సన్మానం**





రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 31 ప్రజా దివాస్

జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) చంద్రయ్య గారి ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు,సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారు ముఖ్య అతిథిగా హాజరై అదనపు ఎస్పీ చంద్రయ్య గారిని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ శాఖలో అదనపు ఎస్పీ చంద్రయ్య గారు ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది చంద్రయ్య గారితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను శంసించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి ఘనంగా వీడ్కోలు పలికారు. అదనపు ఎస్పీ చంద్రయ్య గారి పోలీస్ శాఖ ప్రస్థానం..అదనపు ఎస్పీ చంద్రయ్య 1991 సంవత్సరంలో ఎస్.ఐ గా పోలీస్ శాఖలో చేరి శిక్షణ అనంతరం ఎస్.ఐ తొలిసారిగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ వరంగల్ లో భాధ్యతలు చేపట్టి, వరంగల్ లో పలు పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించారు. అనంతరం 2007 సంవత్సరంలో ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించి ఇన్స్పెక్టర్ గా వరంగల్, ఆదిలాబాద్,ఖమ్మం జిల్లాలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పని చేసారు. 2017 సంవత్సరం లో డిఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించి రామగుండం కమిషనరేట్ లో క్రైమ్ ఏ.సి.పి గా హన్మకొండ, సైబరాబాద్ లలో ఏసీపీ క్యాడర్ లో ముఖ్య బ్యాధ్యతలు అందించారు. అనంతరం కరీంనగర్ పోలీస్ ట్రేనింగ్ కళాశాలలో పనిచేసే సమయంలో 2021 సంవత్సరంలో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి నాలుగున్నర సంవత్సరాలుగా జిల్లాలో విశిష్ట సేవలు అందించి నేడు గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ పొందారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సేవ పథకం, ఉత్తమ సేవ పథకాలతో అందించడం జరిగింది. 35 సంవత్సరాల సుదీర్ఘ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్ తో సత్కరించింది. ఈకార్యక్రమంలో డిఎస్పీ లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, ఏ. ఓ, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెక్కపల్లి స్కూల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ: డీఈఓ శ్రీరామ్ మొండయ్య

**- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'మై వేములవాడ ట్రస్ట్' చేయూత**

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 31

వేములవాడ గ్రామీణ మండలం చెక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తన 56వ పుట్టినరోజును పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి (డీఈఓ) శ్రీరామ్ మొండయ్య, వేములవాడ రూరల్ ఎంఈఓ కిషన్ చేతుల మీదుగా 90 మంది విద్యార్థులకు ఈ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను అందించాలనే ట్రస్ట్ ఆలోచన అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత విజయాలు సాధిస్తారని సూచించారు. ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ.. దాతల సహకారంతో తమ ట్రస్ట్ ద్వారా నిత్య అన్నదానంతో పాటు వైద్యం, పేదింటి పెళ్లిళ్లు, దహన సంస్కారాలు, విద్యాభ్యాసం కోసం ఇప్పటివరకు 86 మందికి రూ. 10,44,281 ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. అనంతరం మధు మహేష్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కిషన్, పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్ట్



సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్, వొడ్యాల వేణు, పసుల శ్రీధర్, పొలాస రాజేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ భీమన్న ఆలయంలో డిజిటల్ తిప్పలు

**- లడ్డూ ప్రసాదాల కౌంటర్ల వద్ద నానా అవస్థలు పడుతున్న భక్తులు!**
**- డిజిటల్ యుగంలోనూ పాత పద్ధతేనా**
**- ప్రసాదం కౌంటర్ల వద్ద ఆన్‌లైన్ చెల్లింపులు ప్రారంభించాలని ఆలయ ఈవోకు భక్తుల విజ్ఞప్తి!**




వేములవాడ /ప్రజాదివాస్ జూలై 31

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనార్థం తరలివస్తుంటారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు ఎంతగానో ఇష్టపడే లడ్డూ ప్రసాదం కొనుగోలు చేసేందుకు ప్రసాదాల విక్రయ కేంద్రాల వద్దకు చేరుకున్న భక్తులకు తిప్పలు తప్పడం లేదు. అయితే ప్రస్తుతం అన్ని రకాల వ్యాపారాల్లో, చిన్నచిన్న దుకాణాల్లో కూడా డిజిటల్ లావాదేవీలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో భక్తులు ఎక్కువగా యూపీఐ, క్యూఆర్ కోడ్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులు చేయడానికి అలవాటు పడ్డారు. కానీ వేములవాడ రాజన్న ఆలయంలోని లడ్డూ ప్రసాదాల విక్రయ కేంద్రాల వద్ద డిజిటల్ చెల్లింపుల సౌకర్యం లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రసాదాల కౌంటర్ల వద్ద పనిచేస్తున్న సిబ్బంది కేవలం నగదు రూపంలో మాత్రమే డబ్బులు చెల్లించాలని, కచ్చితంగా నగదు ఇస్తేనే లడ్డూ ప్రసాదాలు అందిస్తామని స్పష్టం చేస్తుండటంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతిలో నగదు లేక, సమీపంలో ఏటీఎంలు వెతుక్కోలేక చాలామంది భక్తులు లడ్డూ ప్రసాదం తీసుకోకుండానే నిరాశతో వెనుతిరిగి పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దూరప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా వచ్చే భక్తులకు ఈ సమస్య పెద్ద ఆటంకంగా మారింది. నేటి డిజిటల్ యుగంలో దేశవ్యాప్తంగా ప్రతిచోటా ఆన్‌లైన్ లావాదేవీలు విస్తృతంగా సాగుతున్న తరుణంలో, తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ ఆలయంలో ఇంకా పాత పద్ధతిలోనే నగదు చెల్లింపులపై ఆధారపడటం సరికాదని భక్తులు వాపోతున్నారు. భక్తుల నిత్య అవసరాలను, పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈవో గారు తక్షణమే స్పందించాలని వారు కోరుతున్నారు. ప్రసాదాల విక్రయ కేంద్రాలతో పాటు ఆలయంలోని అన్ని రకాల సేవా కౌంటర్ల వద్ద వెంటనే క్యూఆర్ కోడ్ స్కానర్లు, డిజిటల్ లావాదేవీల యంత్రాలను ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యవంతమైన సేవలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మెహందీ డే కార్యక్రమం వివేకనంద విద్యా నికేతన్

**- విద్యార్థుల చేతికి పలు రకాల మెహందీ డిజైన్స్**

సిరిసిల్ల/ జూలై 31 ప్రజా దివాన్





రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో స్థానిక అశోక్ నగర్ లో ని వివేకానంద విధ్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శు క్రవారం రోజున "మెహందీ డే" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేతికి పలురకాల మెహందీ డిజైన్స్ వేసుకొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చేతికి డిజైన్ మనసుకు ఆనందాన్నిచే ఈ కార్యక్రమం ఆషాఢ మాసంలో ప్రత్యేకంగా నిర్వహిస్తారు. శరీరం లో ఉన్న వేడిని తగ్గించి చలువని చేస్తుంది. మెహందీ అవసరం గురించి విద్యార్థులు తెలుసుకోవడం చిన్నారులు మెహందీ సంబంధించి పోస్టర్స్ తయారు చేసి విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులు, చిన్నారులు మరియు పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ బుచ్చారావు, మహేందర్ రెడ్డి ,మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమర్థ దర్యాప్తు వేగవంతమైన విచారణతో సత్ఫలితలు సాధిస్తున్న జిల్లా పోలీసులు.

**- గడిచిన ఆరు నెలల కాలంలో 44 కేసులలో 66 మంది నిందుతులకు జైలు శిక్షలు.**

**- 05 హత్య కేసులలో 19 మందికి యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్షలు.**

**- నిందితులకు శిక్ష పడటంలో విశేష కృషి చేస్తున్న అధికారులకు,సిబ్బందికి ప్రసంశలు, ప్రోత్సాహకాలు.**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**



రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 31 ప్రజా దివాన్

సమర్ధవంతమైన దర్యాప్తు, పటిష్ఠమైన సాక్ష్యాధారాల సేకరణ, వేగవంతమైన విచారణతో నిందితులకు శిక్షలు పడేలా జిల్లా పోలీసులు విశేష ఫలితాలు సాధిస్తున్నారని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఈసందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో పలు కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన అధికారులకు, సిబ్బందిని అభినందించి ప్రశంస పత్రాలు,ప్రోత్సాహకాలు అందజేశారు.

**గడిచిన ఏడు నెలల్లో కోర్టులు విధించిన శిక్షల వివరాలు.**

1. 05 హత్య కేసుల్లో 19 మంది నిందితులకు యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్షలు.
2. 03 కేసుల్లో నిందితులకు 20 సంవత్సరాల జైలు శిక్ష.
3. 02 కేసుల్లో నిందితులకు10 సంవత్సరాల జైలు శిక్ష.
4. 07 కేసుల్లో నిందితులకు 3 నుండి 5 సంవత్సరాల జైలు శిక్ష.
5. 17 కేసుల్లో నిందితులకు1 నుండి 3 సంవత్సరాల జైలు శిక్ష.
6. 10 కేసుల్లో నిందితులకు ఒక సంవత్సరం లోపు జైలు శిక్ష.

మొత్తంగా గత ఆరు నెలల కాలంలో 44 కేసుల్లో 66 మంది నిందితులకు జైలు శిక్షలు విధించబడగా, అందులో 05 హత్య కేసుల్లో 19 మంది నిందితులకు జీవిత ఖైదు విధించడం విశేషమని ఎస్పీ తెలిపారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...నిందితులకు శిక్షలు పడటంలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర అత్యంత కీలకమని,పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేలా కృషి చేయాలని సూచించారు.గడచిన ఆరు నెలల కాలంలో పలు క్రిమినల్ కేసుల్లో నిందితులకు కోర్టులు శిక్షలు విధించయని,ముఖ్యంగా హత్య, పొక్సో, హత్యాయత్నం, దోపిడీ, చోరీ తదితర కేసుల్లో పకడ్బందీగా త్వరగతిన దర్యాప్తు నిర్వహించి, సాక్ష్యాలను కోర్టులో సమర్పించడం వల్ల శిక్షల శాతం పెరిగాయని, ఇదే ఉత్సహంతో ప్రతిఒక్కరు పని చేయాలని సూచించారు.పోలీసు అధికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి కేసును బాధ్యతాయుతంగా విచారించాలని,ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం దర్యాప్తులో అత్యంత కీలకమైందని, ప్రతి కేసులో శాస్త్రీయ (గాఎఱవత్‌ఱటఱఎ) ఆధారాలను తప్పనిసరిగా సేకరించి కోర్టులో సమర్పించాలన్నారు.ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, కోర్టు మానిటరింగ్ ఎస్.ఐలు రవీంద్రనాయుడు, శ్రావణ్ యాదవ్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మన పల్లెల ప్రగతే నా ఆశయం ప్రజా సంక్షేమమే నా ధ్యేయం!

ప్రజాదివాన్



గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ, విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించడమే నా ప్రథమ కర్తవ్యం – ఎమ్మెల్యే జారే శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారు దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. మొదటిగా జగ్గారం గ్రామపంచాయతీ పరిధిలోని కొడిశల గూడెం, జగ్గారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. అనంతరం శ్రీరాంపురం గ్రామానికి చెందిన బోగి సారథ కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు.అదేవిధంగా, శ్రీరాంపురంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులతో పాటు వాటి నాణ్యతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొండివర్రె గ్రామంలో నిర్మిస్తున్న వి వో భవన నిర్మాణ పనులను, అలాగే పాత చీపురుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన వి వో భవనాన్ని పరిశీలించారు.విద్యా రంగానికి ప్రాధాన్యమిస్తూ, నాగుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల విద్య, మౌలిక సదుపాయాలు మరియు విద్యా పురోగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాగుపల్లి ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే , మల్కారం పంచాయతీ పరిధిలోని గుత్తావారిగూడెం గ్రామంలో నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దిశేటి సత్యప్రసాద్ , జిల్లా నాయకులు వాసం శ్రీను ,మాజీ సర్పంచ మడకం రాజేష్ ,సర్పంచులు జగ్గారం సర్పంచ వంక.జానకి రాముడు , అకంపాలెం సర్పంచ గురిమూర్తి. శ్రీరాంపురం సర్పంచు కె రాజశేఖర్ ,నాగుపల్లి ఉప సర్పంచ్ కుంపటి వేణు , మారేప్ప గూడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర రావు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్ ,పీఆర్ డీఈ శ్రీధర్ ,పిఆర్ ఏఈ ఝుంకీలాల్ ,మరియు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు...

# మణుగూరు ప్రాంత అభివృద్ధి ఇసుక ర్యాంపుల ద్వారానే సాధ్యమవ్వు

**- తోందేమోనని అని.మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ వ్యాఖ్యానించారు**

**- ఇసుక ర్యాంపులతోనే మణుగూరు అభివృద్ధి..!**

**- అధికారుల కృషి అమోఘం... ప్రజల సహనానికి హద్దుల్లేవు..!**

**- మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ**

ప్రజాదివాన్



మణుగూరు నుంచి పగిడేరు వరకు ప్రధాన రహదారిపై నిత్యం వందలాది ఇసుక లారీలు పరుగులు పెడుతుండడం చూస్తుంటే మణుగూరు ప్రాంత అభివృద్ధి ఇసుక ర్యాంపుల ద్వారానే సాధ్యమవుతోందేమోనని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.ఇసుక లారీల రాకపోకలతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు, దుమ్ము, ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు అత్యంత ప్రశాంతంగా తమ విధులు నిర్వహిస్తున్న తీరు నిజంగా అభినందనీయమని ఎద్దేవా చేశారు. ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్నా, విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలకు వెళ్లే వారు ఇబ్బందులు పడినా, అధికారుల స్పందన మాత్రం ఆదర్శప్రాయంగా కొనసాగుతోందన్నారు. ఇసుక ర్యాంపులు ప్రారంభమైనప్పటి నుంచి రహదారిపై ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలపై ప్రజలు ఎన్నిసార్లు ఆందోళన వ్యక్తం చేసినా పరిస్థితుల్లో పెద్దగా మార్పు కనిపించకపోవడం ఇసుక ర్యాంపుల నిర్వహణనే మణుగూరు ప్రాంత అభివృద్ధి నమూనా కు నిదర్శనమని వ్యంగ్యంగా పేర్కొన్నారు. అభివృద్ధి అంటే రోడ్లపై ఇసుక లారీలే అన్న భావన కలిగేలా పరిస్థితులు మారాయి. ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రహదారి నిర్వహణ వంటి అంశాలన్నీ సక్రమంగా ఉన్నాయనే నమ్మకంతోనే అధికారులు ఇంత నిశ్చింతగా ఉన్నారేమో అని పాల్వంచ దుర్గ వ్యాఖ్యానించారు.ఇకనైనా ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఇసుక లారీల రాకపోకలను నియంత్రించడం, ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా ప్రజల ప్రాణాలు, ప్రయాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమే కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో సర్వే

ప్రజాదివాన్

బూర్గంపాడు: బూర్గంపాడు మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయతీ ప్రభుత్వ పాఠశాలల్లో వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల సమస్యలపై శుక్రవారం సర్వే నిర్వహించారు.తాళ్లకొమ్మూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒక ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు, ముగ్గురు ఉపాధ్యాయులు, 31 మంది విద్యార్థులు ఉన్నట్లు గుర్తించారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు శాశ్వత ప్రధానోపాధ్యాయుడు లేకపోవడంతో విజయకుమారి ఇన్‌చార్జి హెడ్‌మిస్ట్రెస్‌గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఇప్పటివరకు పాఠశాల యూనిఫాంలు అందలేదని, త్వరలో కొత్త యూనిఫాంలు వస్తాయని ఆమె పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన పథకం వర్కర్లు రాయల లక్ష్మి, మారం పుష్ప మాట్లాడుతూ తమకు నెలకు కేవలం రూ.3,000 మాత్రమే వేతనం అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వంటగది భవనాలు శిథిలావస్థలో ఉండటంతో వర్షాకాలంలో వర్షం పడుతున్నా అదే పరిస్థితుల్లో వంట చేసి విద్యార్థులకు భోజనం అందించాల్సి వస్తోందన్నారు.కోడిగుడ్డుకు ప్రభుత్వం రూ.6 మాత్రమే చెల్లిస్తుండగా, మార్కెట్ ధర రూ.9.50 ఉండటంతో ఒక్కో గుడ్డుపై రూ.3.50 తమ జేబు నుంచి భరించాల్సి వస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో రూ.10,000 వేతనం ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ప్రస్తుతం రూ.3,000 మాత్రమే ఇస్తున్నారని, అది కూడా ప్రతి నెల సకాలంలో అందడం లేదని వాపోయారు.గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని, పాఠశాలలో ఒక్క గ్యాస్ సిలిండర్ మాత్రమే ఉండటంతో అది అయిపోతే వెంటనే కొత్త సిలిండర్ అందడం లేదని, ప్రత్యామ్నాయంగా ఉపయోగించేందుకు



కట్టెలు కూడా అందుబాటులో లేవని మధ్యాహ్న భోజన వర్కర్లు తెలిపారు.ఈ సర్వేలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.కే. అబీద, మండల కమిటీ సభ్యురాలు మరియమ్మ, సంఘం జిల్లా నాయకురాలు పాపినేని సరోజినీ ,మండల నాయకురాలు, కవులూరి నాగమణి ,మడకం లత, తదితరులు పాల్గొనడం జరిగింది

# దుర్గమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



ప్రజాదివాన్

అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో గల ఏడుపాయల దుర్గమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవం, బోనాల కార్యక్రమంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, దర్శన్, కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కే టి స్కూల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు.

**- భక్తి శ్రద్దలతో బోనమెత్తిన ఎస్ ఆర్ కే టి చిన్నారులు**

**- అమ్మవారి వేషధారణతో చిన్నారి స్వేచ్ఛ**

**- నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న పోతురాజులు**

ప్రజాదివాస్

: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మేధర బస్తి ఎస్ ఆర్ కె టి స్కూల్ లో ఘనంగా ఆషాడ బోనాల. సంబరాలు నిర్వహించడం జరిగింది .చిన్నతనం నుండే విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే ఉద్దేశంతో మేదర బస్తి ఎస్సార్ కే టి స్కూల్లో చిన్నారులచే దుర్గమ్మ తల్లికి ఆషాడ మాస బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఎల్కేజీ ,యూకేజీ మొదలు ప్రీమియం తరగతుల విద్యార్థులు తాము ఆరోగ్యంగా ఉండాలి,చదువులు బాగా రావాలని అమ్మ వారికి బోనమెత్తారు.మట్టి కుండల్లో నైవేద్యాన్ని ఉంచి, పసుపు కుంకుమ వేపాకులతో అలంకరించారు . ముందుగా సెంట్ పీటర్ మోడ్రన్ హై స్కూల్ నుండి మేళతాళాలతో ఎస్సార్ కేటి స్కూల్ మేధర బస్తి వరకు ఊరేగింపుగా బోనాలు ఎత్తుకొని చిన్నారులు నాట్యం చేస్తూ బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా రావడం జరిగింది.ఎంతో ఉత్సాహంగా భక్తి శ్రద్ధలతో అమ్మలను గన్న అమ్మ శ్రీ దుర్గమ్మవారికి బోనాలను సమర్పించారు.బోనాలు ఎత్తుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి వద్దకు స్కూల్ యజమానులతొ కలిసి బోనాలు సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జంట నగరాలైన హైదరాబాద్ సికింద్రాబాద్ లలో బోనాల జాతర అత్యంత పవిత్రంగా జరుగుతుందని అదేవిధంగా ఆషాడ మాసం ఊరురా జరుపుకునే సాంప్రదాయ పండుగ బోనాల పండుగ అని అన్నారు. కొత్తగూడెంలో ఎస్ ఆర్ కె టి స్కూల్లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగిందని. రైతు బాగుంటే దేశం బాగుంటుందని అలాంటి రైతుకు పంటలు బాగా పండి సంతోషంగా జీవించేలా చల్లగా



చూడమ్మా అంటూ అమ్మవారిని ప్రార్థించారు.


ఈ కార్యక్రమంలో అమ్మవారి వేషాధారణలో చిన్నారి స్వేచ్ఛ, నృత్య ప్రదర్శనలో పోతురాజులు ఆకర్షణీయంగా నిలిచారు. నర్సరీ నుండి విద్యార్థిని విద్యార్థులు టీచర్లు అందరూ కలిసి సంతోషంగా నృత్యాలు చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేధార్ బస్తి ఎస్సార్ కే టి స్కూల్ డైరెక్టర్స్ కోట్ల రామరాజు, గుగులోత్ హతీరామ్, ప్రిన్సిపాల్ స్వర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జోగిపేట పట్టణ మాజీ సర్పంచ్ స్వర్గీయ శ్రీ డాకూరి జోగినాథ్ గారి 7వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**- ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం**

ప్రజాదివాస్

ఆందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణ మాజీ సర్పంచ్ స్వర్గీయ శ్రీ డాకూరి జోగినాథ్ గారి 7వ వర్ధంతి సందర్భంగా జోగిపేట పట్టణకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన వర్ధంతిని జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జోగిపేట పట్టణానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సి సి రోడ్ల,డ్రైనేజీలు, పార్కులు,విద్యుత్ స్తంభాలు, లైట్స్,గాంధీ కాంప్లెక్స్,వివిధ రకాల పనులు పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగిన గొప్ప వ్యక్తి ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా



బాధాకరం ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మర్చిపోలేనివి వారు భౌతికంగా మన వద్ద లేకున్నా ఆయన ఆశయాలను ఆకాంక్షలను కొనసాగించాలి వారు చూపిన బాటలో నడవాలని ప్రజలకు సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం తన వద్దకు వచ్చినా వారికి తనకు తోచిన విధంగా సహాయ సహకారాలను బీద, ధనిక,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను కొనసాగిస్తూ వచ్చారు.ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అనిఈ సందర్భంగా ఆయన జోగిపేట పట్టణానికి చేసిన సేవలను కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ అరుణ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ డాకూరి శంకర్,తుపాకుల సునీల్ కుమార్, కోఆప్షన్ సభ్యులు జిశాంత్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉలువల రాజు బ్యాగరీ అనిల్,సైలాన్, డాకూరి శ్రీనివాస్, కొత్త శీను,శ్రీశైలం, గుర్రపు కృష్ణ, తుడుము మురళి, కుమ్మరి భాస్కర్, యాదగిరి,శ్రీనివాస్, నందు,చిన్న, భూమయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి సామాజిక బాధ్యతలో మరో ముందడుగు

**- 400 మీటర్ల వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలెం రాజు**

ప్రజాదివాస్

సింగరేణి :కొత్తగూడెం పట్టణంలోని రామవరం గణేష్ చమన్ వద్ద సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్మించిన 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ ను జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సింగరేణి సంస్థ ఈ వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేసిందన్నారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంలో నిత్య నడక (వాకింగ్) కీలక పాత్ర పోషిస్తుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు అన్నారు.ఈ ట్రాక్ ద్వారా ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక ప్రజలు, యువత, మహిళలు, వృద్ధులు నిత్యం వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనలో సింగరేణి ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీఎం తో పాటు , వికెసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహరావు , ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు , ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ,ఎస్వో టు జీఎం ఎం. గోవిందరావు , సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి




వెంకటేశ్వర్లు , ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, కె. రాజారాం , ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ , డిజిఎం (ఈఉఎం) ఏరియా వర్క్ షాప్ క్రిస్టోఫర్ , ఇతర విభాగ అధికారులు, సింగరేణి ఉద్యోగులు, స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసిన : మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ

ప్రజాదివాస్

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మరణం పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసిన జగిత్యాల జిల్లా వెలగటూరు మండల మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ ఈ సందర్భంగా వెంకటేష్ వర్మ మాట్లాడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు, తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్ర చిరస్మరణీయమైనవి అని . మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి అత్యంత ఆప్తుడు ఆయన మరణం నర్సంపేట నియోజకవర్గానికే కాకుండా తెలంగాణ రాజకీయాలకు తీరని లోటు.తన మరణ వార్త తెలుసుకొని శేవ యాత్ర లో లక్షల మంది వచ్చి కంటతడి పెట్టుకోవడం బాధాకరం ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, అనుచరులకు మా ఉమ్మడి వెల్గటూర్ మండల పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. తెలిపారు



# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ప్రయోగాత్మక బోధన.

**- జోగిపేట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పీహెచ్ పరీక్ష, న్యూట్రలైజేషన్ ప్రతిచర్యల ప్రదర్శన.**

ప్రజాదివాస్



అందోల్ మండలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జోగిపేటలో 10వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలో భాగమైన పీహెచ్ పరీక్ష పీహెచ్ టెస్ట్ మరియు న్యూట్రలైజేషన్ ప్రతిచర్యలు అంశాలపై ప్రయోగాత్మక కార్యకలాపాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ద్రావణాల పీహెచ్ విలువలను యూనివర్సల్ ఇండికేటర్ సహాయంతో గుర్తించి, ఆమ్లాలు మరియు క్షారాల లక్షణాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే ఆమ్లం--క్షారం పరస్పరం చర్య జరిపినప్పుడు ఏర్పడే న్యూట్రలైజేషన్ ప్రతిచర్యను ప్రయోగం ద్వారా అర్థం చేసుకొని, ఆ భావనలను సులభంగా గ్రహించారు.విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొని ప్రయోగాలను స్వయంగా నిర్వహించడం ద్వారా శాస్త్రీయ దృక్పథం, పరిశీలనా నైపుణ్యం మరియు విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించుకున్నారని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు రామేశ్వరీ గారు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత లీల గారు మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలను కేవలం సిద్ధాంతపరంగా కాకుండా ప్రయోగాత్మకంగా బోధించడం వల్ల విషయంపై సంపూర్ణ అవగాహనతో పాటు శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రయోగాత్మక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని ఆమె తెలిపారు.భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయురాలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జోగిపేట

# తుర్లపాడు గ్రామం లో జరిగిన ఘటన లో గాయపడిన టిడిపి నేతలను పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాదివాస్



ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామం లో జరిగిన ఘటన లో గాయపడిన టిడిపి నేతలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితుల పై ఆరా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన తుర్లపాడు గ్రామం లో ఇటీవల చోటు చేసుకున్న ఘటన లో గాయపడి విజయవాడ లోని ఐదొవ నెంబర్ రూట్ లోని ఆంధ్ర హాస్పిటల్ సన్ రైజ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న టిడిపి నేతలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించారు నందిగామ నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ కూటమి నేతల తో కలిసి ఆస్పత్రులకు వెళ్లిన ఎమ్మెల్యే క్షతగాత్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య క్షతగాత్రులైన ఆదిమూలం అప్పారావు పొల్ల పుల్లారావు దాసరి చిన్న ప్రభు దాసరి అశోక్ తదితరుల ఆరోగ్య పరిస్థితుల పై వైద్యులను అడిగి తెలుసుకున్న ఆమె వారికి మెరుగైన వైద్యం అందించడం లో ఎటువంటి లోటు లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు బాదిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

# పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివి మంత్రి దామోదర రాజా నరసింహా

**- తీరా దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి**

ప్రజాదివాస్



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి మరణం పట్ల ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రజా జీవితంలో తనదైన ముద్ర వేసిన సుదర్శన్ రెడ్డి గారి అకాల మరణం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. వారి కుటుం బ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సుదర్శన్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## భారీ వర్షాల తో అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: డీఎంహెచ్‌వో పవిత్ర

ప్రజాదివాస్



పెద్దపల్లి జిల్లాలో వరుస వర్షాల నేపథ్యంలో ప్రజలు అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వై.పవిత్ర సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఈగలు, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కలరా, టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని, వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, పిల్లలు, వృద్ధులు అనవసర ప్రయాణాలు చేయొద్దన్నారు. వైద్య సిబ్బంది హెడ్‌క్వార్టర్లలో అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలని ఆదేశించారు.

## రామగుండం అభివృద్ధిపై బీఆర్ఎస్ ఆరోపణలు అవాస్తవం

**- సుతారి లక్ష్మన్ బాబు, మంథేన వెంకటేష్**

**- రెండున్నరేళ్లలో అభివృద్ధి పనులతో మారిన రామగుండం రూపురేఖలు**

ప్రజాదివాస్

రామగుండం నియోజకవర్గంలో గత రెండున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఓబీసీ విభాగం రాష్ట్ర నాయకుడు సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కృషితో కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులు తీసుకువచ్చి రహదారుల విస్తరణ, నూతన భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు.రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని చౌరస్తాలో నిర్మితమవుతున్న వాణిజ్య సముదాయాలు, న్యూ అశోక్ థియేటర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ, శివాజీనగర్, రాజేష్ థియేటర్ ఎదురుగా బస్టాండ్ పరిసరాల అభివృద్ధి, ఎల్‌బీ నగర్‌లో నర్సింగ్ కళాశాల భవనం నిర్మాణం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గం నలుమూలలా అభివృద్ధి పనులు కొనసాగుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.రోడ్ల విస్తరణతో వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గడంతో పాటు, షాపింగ్‌కు వచ్చే ప్రజలకు కూడా సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతోందని తెలిపారు. అభివృద్ధి పనుల వల్ల రామగుండం రూపురేఖలు మారుతున్నాయని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే రాజ్



ఠాకూర్ మక్కన్ సింగ్‌పై బీఆర్ఎస్ నాయకులు కోరుకంటి చందర్, కౌశిక్ హరి చేస్తున్న విమర్శలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని సుతారి లక్ష్మన్ బాబు, మంథేన వెంకటేష్ ఆరోపించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అభివృద్ధిని ప్రత్యక్షంగా గమనిస్తున్నందున ఇటువంటి ఆరోపణలను నమ్మే పరిస్థితి లేదని వారు పేర్కొన్నారు.

## ఆగస్టు 10న 'జైల్ భరో'ను విజయవంతం చేయండి: సిఐటియు డిమాండ్

ప్రజాదివాస్




దమ్మపేటలో 'జైల్ భరో' ప్రచార సమావేశాలుకేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న నిర్వహించే 'జైల్ భరో' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమ ప్రచారంలో భాగంగా లింగాలపల్లి, తాటిమల్లమ్మ గుంపు, మల్కారం, దమ్మపేట, మందలపల్లి గ్రామాల్లో అంగన్వాడీ, ఆశా వర్కర్లతో సమావేశాలు నిర్వహించారు.

**పిట్టల అర్జున్ వ్యాఖ్యలు:**

రాయితీల రద్దు: దేశంలో స్కీమ్ వర్కర్లు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలకు అందుతున్న కొద్దిపాటి సబ్సిడీలను కూడా కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తోంది.కార్పొరేట్లకు కొమ్ము: సామాన్యుల సబ్సిడీలను కోత కోస్తూ, బడా పెట్టుబడిదారులకు, బహుళజాతి కంపెనీలకు విచ్చలవిడిగా రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి పాలించే అర్హత లేదు.క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజాపోరాటం: నాడు క్విట్ ఇండియా నినాదంతో బ్రిటిష్ వారిని దేశం నుంచి వెళ్లగొట్టిన స్ఫూర్తితో, నేడు కేంద్రంలోని మోదీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి.ఆగస్టు 10న జరగబోయే జైల్ భరో కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల ముట్టడికి రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశాల్లో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, వజ్రమ్మ, సరోజిని, భద్రమ్మ, కృప, తిరుపతమ్మ, చిట్టెమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్థంభం పెల్లి పెద్దచెరువు పరిశీలించిన : కలెక్టర్ బి. సత్యప్రసాద్

**- ప్రస్తుతం చెరువు కట్ట, తూముకు ఎలాంటి ముప్పు లేదు అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు**

ప్రజాదివాస్

జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలంలో జూలై 29, 2026న 175.7 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదవడంతో స్థంబంపల్లి గ్రామ పరిధిలోని పెద్దచెరువుకు అధిక వరద ప్రవాహం వచ్చి చేరింది. చెరువు తూముకు ఆనుకుని గతంలో ఏర్పడిన సింక్‌హోల్ ప్రాంతంలో పరిస్థితిని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ శుక్రవారం పర్యవేక్షించారు.భారీ వరదల నేపథ్యంలో సాండ్ బ్యాగ్స్ దెబ్బతిని చెరువు కట్టకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను





ఆదేశించారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పెద్దచెరువును సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారుల నుండి వివరాలు తెలుసుకొని, చెరువు భద్రతకు అవసరమైన అన్ని జాగ్రత్తలు కొనసాగించాలని సూచించారు.జూలై 30 సాయంత్రం నుంచి వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పాటు, జూలై 31 నాటికి చెరువుకు వస్తున్న వరద ప్రవాహం కూడా పూర్తిగా తగ్గింది. అధికారులు చేపట్టిన నిరంతర పర్యవేక్షణ ఫలితంగా గతంలో ఏర్పాటు చేసిన సాండ్‌బ్యాగ్స్ ఎటువంటి నష్టం లేకుండా యథాతథంగా ఉన్నాయి. ప్రస్తుతం చెరువు కట్ట, తూముకు ఎలాంటి ముప్పు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.అయితే, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ శేఖర్ , ఎంపిడివో పాడి వెంకట కృష్ణ సర్పంచ్ భూపెల్లి రాజయ్య ఉప సర్పంచ్ యాగండ్ల గంగయ్య డీఈఈ, ఏఈఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇద్దరూ స్టాఫ్ నర్సులను యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాదివాస్




బాన్సువాడ ఏరియా హాస్పిటల్ లో సస్పెండ్ చేసిన ఇద్దరు స్టాఫ్ నర్స్ లను తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దోమకొండ సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ నర్సులు అపర్ణ, రూతు గార్లు మాట్లాడుతూ బాన్సువాడ ఏరియా హాస్పిటల్ లో జరిగిన శస్త్ర చికిత్సల ఇన్ఫెక్షన్ కు గురికావడంతో అందుకు బాధ్యులను చేస్తూ ఎటువంటి శాస్త్రీయ నిర్ధారణ లేకుండా పై పై విచారణ జరిపి ఇద్దరు స్టాఫ్ నర్సులను సస్పెండ్ చేయడంతో పాటు ఒక కాంట్రాక్టు వైద్యుడిని సర్వీసెస్ నుండి తొలగించడం సరికాదన్నారు. తమ తప్పు ఏమీ లేకుండానే సస్పెన్షన్ కు గురికావడం పట్ల ఆవేదనకు గురి అవుతున్న ఇద్దరు స్టాఫ్ నర్సులను మానవతా దృక్పథంతో వారి సస్పెన్షన్ రద్దుచేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ౦ఎవ్రూ. జీూజ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు, పారామెడికల్, ఆఫీస్ సిబ్బంది మరియు సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కట్టరాంపూర్‌లో నిలిచిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి

**- డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావుకు కాలనీవాసుల వినతి సమస్య పరిష్కారానికి హామీ**

ప్రజాదివాస్

నగరంలోని 11వ డివిజన్ పరిధిలోని కట్టరాంపూర్, అయోధ్య కాలనీ తదితర ప్రాంతాల్లో మధ్యలో నిలిచిపోయిన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని స్థానికులు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావును కోరారు. ఈ మేరకు 11వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పండుగ స్వప్న నాగరాజు ఆధ్వర్యంలో కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు.స్థానికులు మాట్లాడుతూ.. అయోధ్య కాలనీ--కట్టరాంపూర్ నుంచి వేములవాడ బైపాస్ ప్రధాన రహదారికి వెళ్లే కనెక్టింగ్ రోడ్డు దాదాపు 50 ఏళ్లుగా శిథిలావస్థలో ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నిధులతో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరై పనులు ప్రారంభమైనప్పటికీ, ప్రభుత్వం మారిన తర్వాత మధ్యలోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు.దీంతో రోడ్డుపై డ్రైనేజీ మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మురుగునీటి కారణంగా దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, దెబ్బతిన్న రహదారి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఎక్కువగా ఉందని వివరించారు.స్థానికులు తక్షణమే రహదారిని పరిశీలించి వాహనాల రాకపోకలకు అనుకూలంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, రోడ్డుపై నిలిచిన మురుగునీటిని తొలగించాలని, అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులను తిరిగి ప్రారంభించాలని కోరారు. అలాగే స్మార్ట్ సిటీ లేదా ఇతర ప్రభుత్వ నిధులతో పనులను పూర్తి



చేయాలని విజ్ఞప్తి చేశారు.

వినతిపై స్పందించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసంపూర్తి పనులను స్మార్ట్ సిటీ లేదా ఇతర ప్రభుత్వ నిధులతో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని, ప్రజల ఆరోగ్య రక్షణ, రాకపోకల సౌకర్యానికి ప్రాధాన్యం ఇస్తూ మురుగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని తెలిపారు.

### శస్త్ర చికిత్స పొందుతున్న ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గండ్ర ప్రతాప్ రావు ను పరామర్శించిన : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి

ప్రజాదివాస్



కరీంనగర్‌లోని సాగర్ ఆస్పత్రిలో మోచేయి శస్త్రచికిత్స అనంతరం చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెలగటూరు ఉపసర్పంచ్ గండ్ర ప్రతాప్‌రావును వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి: ఏఈ శ్రీనివాస్

ప్రజాదివాస్



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన వైర్లు, విద్యుత్ లైన్లకు తగిలిన చెట్లను తాకవద్దన్నారు. తడి చేతులతో స్విచ్‌బోర్డులు, మోటార్లు, స్టార్టర్లను ముట్టుకోవద్దని సూచించారు. విద్యుత్ తీగలు తెగినా, సర్వీస్ వైర్లు దెబ్బతిన్నా వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు.

# జగ్గయ్యపేట పురపాలక సంఘం సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగినది

**- సుమారు 30 అంశాలతో ఎజెండా ఏర్పడింది**

ప్రజాదివాస్

ఒకటి రెండు మూడు నాలుగు అంశాలకు సంబంధించి జగ్గయ్యపేట పట్టణంలో ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లు సుమారుగా 30 షాపులకు సంబంధించి రెన్యువల్ చేసే విషయంలో కౌన్సిల్ సభ్యులు అభ్యంతరాలు తెలిపిన వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు టిడిపి కౌన్సిలర్ పేరం సైదులు వంకన వరహాలరావు అను షాపు యజమాని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని వారి మీద చర్యలు తీసుకోమని కోరగా వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ లో కూడా అటువంటి ఆక్రమణలు జరిగాయని నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని వాటి మీద కూడా చర్యలకు తీసుకోవాలని లికిత పూర్వకంగా చైర్మన్ గా అందజేశారు ఈ విషయంలో వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్ వట్టెశీ మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్న వైస్ చైర్మన్ అధికార కౌన్సిల్ సభ్యులు కౌన్సిల్ హాల్ లో అక్రమాలు జరుగుతున్నాయని షాపులు టెండర్లు ప్లీజ్ పొడిగింపు విషయంలో చర్యలు తీసుకోమని కోరగా చైర్మన్గా ఉన్న మీరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు చెప్పాలని 30 షాపులు ఉండగా కేవలం ఒక్క షాపు యజమాని అయిన వరహాల స్వామి విషయంలో అధికార పార్టీ వెంటపడటం మిగిలిన షాపులకు ఒక న్యాయం లా ఉందని వట్టెం మనొహర్ దీనిపైన న్యాయ పరంగా పట్టణాలలోని అన్ని షాపులకు ఒకే విధమైనటువంటి విచారణ చట్టపరమైన చర్యలు ఉండాలని కోరారు వైసీపీ మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ మాట్లాడుతూ కోదాడ రోడ్డు లోని నూతనంగా ఏర్పాటు చేసే పైప్లైన్ అమృత 2.0 సదర్ కాంట్రాక్టర్ నెల రోజులుగా పట్టణంలోని ప్రధానమైనటువంటి మెయిన్ రోడ్లలో మధ్య భాగంలో త్రవ్వి పైపులు వేసి పూడ్చుడం జరిగింది రోడ్డు పక్కన మట్టి కుప్పలుగా ఉన్నదిఇంతవరకు సిమెంట్ ప్యాచ్ గాని తార్ ప్యాచ్ వర్క్ గాని చేయలేదు వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వర్షాకాలం కాబట్టి బైకర్స్ ప్రయాణించే సమయంలో కింద పడుతున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు అదేవిధంగా జగ్గయ్యపేట మెయిన్ రోడ్డు నూతనంగా కౌన్సిల్ సమావేశంలో రెండు కోట్ల 80 లక్షల రూపాయలు డిఎంఎఫ్ కింద కొత్త రోడ్డు ప్రతిపాదన కొత్త తారు లేయరు వేసే విధంగా కౌన్సిల్ ప్రతిపాదనలు పెట్టారు కానీ ప్రస్తుతం అమృత 2.0 ద్వారా పనిచేస్తున్న కాంట్రాక్టర్ షరతులలో ఇప్పుడు తొవ్విన రోడ్లు పూడ్చుటానికి మరల దానిపైన తారుగానే సిమెంట్ గాని వేసి ప్యాచ్ వర్క్ చేయడానికి గతంలోని వాటికి నిదుర మంజూరు చేయడం జరిగింది కాబట్టి పెట్టిన కొత్త ప్రతిపాదనలో ఉన్నటువంటి అమౌంట్ లో గతంలో ప్రతిపాదించిన అమౌంట్లను తగ్గించాలని సదర



కాంట్రాక్టర్లతోటి ప్యాచ్ వర్కు రిస్టోరేషన్ పూర్తి చేయాలని లేనియెడల సదర కాంట్రాక్టర్ కి చెల్లించే అమౌంట్ను తగ్గించాలని ఈ సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా కోదాడ రోడ్డు లోని నూతనంగా జరుగుతున్న రోడ్డు పనులు విషయంలో గ్రావెల్ అక్రమంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బయట వ్యక్తులు తరలించుకొని వెళ్లారని దీనిపైన కూడా విచారణ జరపాలని మరలా దాన్ని గ్రావెల్ రోడ్లు కింద గ్రావెల్ ఫిల్లింగ్ కింద మున్సిపాలిటీ వారు ఎటువంటి బిల్లులు చెల్లించవద్దని కౌన్సిల్లో ఫిర్యాదు చేశారు అదే విధంగా ఐదో వార్డుకు సంబంధించి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినా కూడా వివక్ష చూపిస్తున్నారని వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ గా ఉన్న నా వార్డులో కేవలం రెండు లక్షల 70000/- రూపాయలు వరకు మాత్రమే పని జరిగిందని మరికొద్ది నెలలో పురపాలక సంఘం పదవీకాలం అందరిదీ పూర్తవుతుందని ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయడమే గాక తక్షణమే పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోమని మనోహర్ కోరారు

# గ్రామీణాభివృద్ధే లక్ష్యం దమ్మపేటలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ప్రజాదివాస్

మన పల్లెల ప్రగతే నా ఆశయం -- ప్రజా సంక్షేమమే నా ధ్యేయం! గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ, విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించడమే నా ప్రథమ కర్తవ్యం!"- ఎమ్మెల్యే జారే శాసనసభ్యులు జారే ఆదినారాయణ దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.మొదటిగా జగ్గారం గ్రామపంచాయతీ పరిధిలోని కొడిశల గూడెం, జగ్గారం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. అనంతరం శ్రీరాంపురం గ్రామానికి చెందిన బోగి సారధ ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కును అందజేశారు.అదేవిధంగా, శ్రీరాంపురంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులతో పాటు వాటి నాణ్యతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో



పరిశీలించారు. మొండివర్రె గ్రామంలో నిర్మిస్తున్న వివో భవన నిర్మాణ పనులను, అలాగే పాత చీపురుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన వివో భవనాన్ని పరిశీలించారు.విద్యా రంగానికి ప్రాధాన్యమిస్తూ, నాగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల విద్య, మౌలిక సదుపాయాలు మరియు విద్యా పురోగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాగుపల్లి ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, మల్కారం పంచాయతీ పరిధిలోని గుత్తావారిగూడెం గ్రామంలో నిర్మించిన నూతన అంగన్వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించారు.గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దిశేటి సత్యప్రసాద్, జిల్లా నాయకులు వాసం శ్రీను,మాజీ సర్పంచ మడకం రాజేష్,సర్పంచులు జగ్గారం సర్పంచ వంక జానికి రాముడు, అకంపాలెం సర్పంచ గురిమూర్తి, శ్రీరాంపురం సర్పంచ ఖ రాజశేఖర్,నాగుపల్లి ఉప సర్పంచ్ కుంపటి వేణు, మారేపగూడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్,పీఆర్ డీఈ శ్రీధర్,పిఆర్ ఏఈ ఝుంకీలాల్,మరియు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,

# ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం లో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.

**- గంగారం గ్రామంలో ప్రభుత్వ స్థలంలో గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలు అరికట్టాలి.**

**- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి.**

ప్రజాదివాస్


తాడ్వాయి మండలం గంగారం గ్రామపంచాయతీలు పెసా గ్రామసభ బడే రజిత సర్పంచ్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా పెసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరై అక్కడ విషయాలు తెలుసుకున్న ములుగు జిల్లా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ గంగారం గ్రామంలో 241 సర్వే నంబర్లో ఉన్న భూములు ఆక్రమణకు గురవుతున్నాయని అదేవిధంగా చెరువు శిఖం భూములు కూడా ఆక్రమణకు గురవుతున్నాయని ఈమధ్య కాలంలోనే చెరువు కట్టపై ముస్లిం సోదరులు జండా పాతారని దాన్ని వెంటనే తొలగించాలని ఈ గ్రామ సభలో తీర్మానం చేయడం జరిగిందని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు మంత్రి సీతక్క గారు వెంటనే స్పందించి ఈ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సమస్యలు అన్నింటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సుప్రీంకోర్టులో గిరిజనేతరులు 1750 మంది వన్ ఆఫ్ సెవెన్ టి చట్టాన్ని రద్దు చేయాలని వేసిన పిటిషన్ పై రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లేడు కావాలని ప్రత్యేకమైన లాయర్లు నిర్ణయించి చట్టాన్ని కాపాడే విధంగా పోరాటాలు నిర్వహించాలని మంత్రి సీతక్క గారిని




కోరారు.లేకపోతే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు ధర్నాలు ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలం విక్రమ్ మల్లెల నాగేశ్వరరావు మల్లెల రాంబాబు గౌరబోయిన బిక్షపతి ఈ సాంగ్ వెంకటేశ్వర్లు గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమనాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్

ప్రజాదివాస్



నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి 12:51నిమిషాలకు కన్నుమూయడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ దమ్మపేట మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో వరంగల్ జిల్లా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం సాగించిన పెద్ది రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు.పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కొనియాడినారు.ఉద్యమకా లం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధిలోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నారని , పార్టీ పట్ల అత్యంత విధేయతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసినారు.పోలీసు ఒత్తిళ్లు, నాన్-బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు నియోజకవర్గ కార్యకర్తల, ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకుంటాయి అనీ అన్నారు . ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# దమ్మపేట గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభ నిర్వహణ




ప్రజాదివాస్

రాబోవు మూడు సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జి.పి.డి.పి గ్రామ సభను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు అధ్యక్షతన కార్యదర్శి బండి అనంత్ కుమార్ శుక్రవారం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. పాలక వర్గ సభ్యులు, గ్రామస్తులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పలు ప్రతిపాదనలు చేయవలసిందిగా కోరారు. అందరూ కలిసి తీర్మానం చేసే ఇట్టి గ్రామ సభ ఫొటోలను, వీడియోలను నిర్ణయ యాప్ లో అప్లోడ్ చేయాలి అని ఇట్టి వివరాలు పంచాయతీరాజ్ కమిషనర్ కు చేరుతుందని తెలియజేశారు. పాలకవర్గ సభ్యులు, గ్రామస్తుల ఇచ్చిన ప్రతిపాదనలలో ఇంకుడు గుంత నిర్మాణాలు, ప్లాస్టిక్ నిషేధం, డ్రైన్ నిర్మాణం, డంపింగ్ యార్డ్ లో టాయిలెట్స్ నిర్మాణం, కల్వర్ట్/బ్రిడ్జ్ నిర్మాణం, 5 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 1500 ఎల్.ఇ.డి లైట్లు, 2000 పంపు కనెక్షన్లు, రూఫ్ వాటర్ సంరక్షణ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, 10 కిలోమీటర్ల మంచినీటి పైపులైను, ఓవర్ హెడ్ ట్యాంక్ రిపేర్లకు, స్మశాన వాటిక, పాఠశాలలకు తదితర ప్రధానమైన వాటికోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం, రైతుల పొలాల్లో ఫామ్ పాండ్స్ నిర్మాణం, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంకుడు గుంత, శానిటరీ కాంప్లెక్స్, కమ్యూనిటీ ఇంకుడు గుంత తదితర వాటిని తీర్మానం చేశారు. భగీరథ నీళ్లు తాగడం వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని గ్రామ ప్రజలకు నుండి ఫిర్యాదులు ఉన్నాయని కానీ భగీరథ నీళ్లు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని శుద్ధి చేసి స్వచ్ఛమైన నీరు అందిస్తుందని. 2026 సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు వాటర్ ట్యాంక్ మోటర్లకు వచ్చిన కరెంటు బిల్లు ఖర్చు 54 లక్షలు అని తెలియజేశారు. ఈ సభలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, దాసరోజు సరిత రామారావు, పూనెం పోలమ్మ, బద్దె వెంకటలీల గ్రామస్తులు చిన్నశెట్టి యుగంధర్, ముక్తేశ్వరరావు, గోపి, పిట్టల శ్రీనివాసరావు, గట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## .ప్యారడైజ్..
## ప్రత్యేక పాట సన్నాహాలు

కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందుతున్న చిత్రం 'ది ప్యారడైజ్'. 'దసరా' విజయం తర్వాత ఈ ఇద్దరి నుంచి వస్తున్న రెండో సినిమా ఇది. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ చిత్రం తాజాగా క్లైమాక్స్‌తో పాటు మొత్తం టాకీ పార్ట్‌ని పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు పాటల చిత్రీకరణకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా ప్రత్యేక గీతం కోసం హైదరాబాద్‌లో ఓ భారీ సెట్‌ని సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పాట కోసం కీర్తి సురేశ్ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇక మరోవైపు ఆగస్టు తొలి వారంలో ఓ చిన్న టీజర్‌తో విడుదల తేదీపై స్పష్టత ఇచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇది 1980ల నాటి సికింద్రాబాద్ నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్నట్లు తెలిసింది. నాని ఇందులో జడల్‌గా విభిన్నమైన పాత్రలో అలరించనున్నారు. మోహన్‌బాబు ప్రతినాయక పాత్ర పోషిస్తున్నారు. కయాదు లోహర్ కథానాయిక. ప్రస్తుతం తుది దశలో ఉన్న ఈ చిత్రాన్ని సెప్టెంబరు నెలాఖరున తెరపైకి తీసుకు రానున్నట్లు ప్రచారం వినిపిస్తోంది.




## అబ్బురపరిచేలా..
## 'రామాయణ' ట్రైలర్

సినీ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న 'రామాయణ' ట్రైలర్ వచ్చేసింది. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ నటించారు. మొదటి భాగం ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి . రూ.4000 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది. ఇక ఈ సినిమాలో లక్ష్మణుడిగా రవి దూబే, భరతుడిగా ఆదినాథ్ కొఠారే, శతృఘ్నుడిగా నితీశ్ శర్మ నటిస్తున్నారు. రామానంద్ సాగర్ ఆవిష్కరించిన ధారావాహికలో రాముడిగా కనువిందు చేసిన అరుణ్ గోవిల్ ఇప్పుడు దశరథుడిగా నటిస్తున్నారు. ఇక కౌసల్యగా ఇందిరా కృష్ణన్, కైకేయిగా లారాదత్త, సుమిత్రగా సోనల్ ఝా కనిపించనున్నారు. సీబా చద్దా.. మంథర పాత్ర పోషిస్తుండగా, శిశిర్ శర్మ వశిష్ఠ మహర్షిగా, అజింక్య దేవ్ విశ్వామిత్ర మహర్షిగా చేస్తున్నారు.

## 'సైమా' నామినేషన్స్..
## తెలుగులో టాప్ 'మిరాయ్'




మరో అవార్డుల వేడుకకు రంగం సిద్ధమైంది. దక్షిణాది చిత్రాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఇచ్చే 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా) వేడుక త్వరలో జరగనుంది. ఇందులో భాగంగా 2025లో బాక్సాఫీస్‌ను పలకరించిన పలు చిత్రాలు వివిధ కేటగిరీల్లో నామినేషన్స్ దక్కించుకున్నాయి. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ సినిమాలకు సంబంధించి అత్యధిక నామినేషన్స్ దక్కించుకున్న సినిమాల వివరాలను గురువారం 'సైమా' అవార్డుల కమిటీ ప్రకటించింది.

**తెలుగు నుంచి 'మిరాయ్' టాప్**

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ అడ్వెంచర్ ఫిల్మ్ 'మిరాయ్' . గతేడాది విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అంతేకాదు రూ.140 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఇప్పుడు 'సైమా' అవార్డ్స్ వివిధ కేటగిరిల్లో ఏకంగా 11 నామినేషన్స్ దక్కించుకుంది. దీని తర్వాత అనిల్ రావిపూడి-వెంకటేశ్‌ల ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీకి 10 నామి నేషన్స్ దక్కాయి. నాగచైతన్య నటించిన 'తండేల్', చిన్న చిత్రంగా విడుదలై మంచి విజయాన్ని అందుకున్న 'కోర్ట్'కు మూవీలు చెరో 9 నామినేషన్స్‌ను సొంతం చేసుకున్నాయి. సెప్టెంబరు 11, 12 తేదీల్లో జరిగే వేడుకల్లో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

## అప్పటి వరకూ నా
## పుట్టినరోజు తెలీదు: ధనుష్



నాలుగో తరగతి వరకూ తనకు పుట్టినరోజు ఎప్పుడో కూడా తెలియదన్నారు కోలీవుడ్ అగ్రకథానాయకుడు ధనుష్ . చెన్నైలో అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆయన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు."జులై 28 నాకు ఒక సాధారణ తేదీ మాత్రమే. చిన్నతనంలో నా ఫ్రెండ్స్ వాళ్ల పుట్టినరోజుకు కొత్తడ్రెస్‌లు వేసుకుని చాక్లెట్లు పంచుతుంటే కొత్తగా అనిపించేది. నేను నాలుగో తరగతి చదివే వరకు నా పుట్టినరోజు ఎప్పుడు వస్తుందో కూడా నాకు తెలియదు. స్కూల్లో వాళ్లను చూసి నేను కూడా అలా వేడుక చేసుకోవాలని అనుకునేవాడిని. ఇదే విషయాన్ని మా అక్కకు చెప్పాను. అప్పుడు తను నా పుట్టినరోజు జులై 28 అని చెప్పింది. మా అమ్మనాన్న మాకు కేవలం దీపావళి, సంక్రాంతికి మాత్రమే కొత్త డ్రెస్‌లు కొనేవాళ్లు. బర్త్‌డేకు కూడా కొనాలని గోల చేసి కొనిపించుకొన్నా. నా దగ్గర ఉన్న డబ్బులతో ఆశ చాక్లెట్ కొని పంచేవాడిని. స్కూల్లో చాక్లెట్స్ పంచుతుంటే ఎంతో ప్రత్యేకంగా అనిపించేది" అని ధనుష్ చెప్పారు.రాజకీయాల్లోకి ధనుష్.. అభిమానులకు పిలుపునిచ్చిన హీరో ఇక ఏళ్లు గడిచేకొద్దీ తనకు పుట్టినరోజు మీద ఆసక్తి పోయిందని ఆయన తెలిపారు. చిన్నప్పుడు ఆ ఒక్క రోజే తనకు ప్రపంచంలా అనిపించేదని.. కానీ ఇప్పుడు తన పుట్టినరోజును అభిమానులు ఇంత సెలబ్రేట్ చేసుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని చెప్పారు. అలాగే తన అభిమానులు కేవలం సినిమాల వేడుకలకే పరిమితం కాకుండా స్థానికంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఓటీటీలో వరలక్ష్మి 'పోలీస్
## కంప్లైంట్'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?



వరలక్ష్మీ శరత్ కుమార్, నవీన్ చంద్ర, కృష్ణసాయి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'పోలీస్ కంప్లైంట్' . సంజీవ్ మేగోటి దర్శకుడు. జూన్ 12న విడుదలైన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఆగస్టు 31వ తేదీ నుంచి ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది. 'రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే వైవిధ్యభరితమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రం రూపొందింది. తెలుగుతో పాటు, కన్నడ భాషలోనూ ఈ మూవీ అందుబాటులోకి రానుంది.ఇంతకీ కథేంటంటే..ఒక గర్భిణి మహిళ దారుణ హత్యకు గురవుతుంది. క్షుద్రపూజల కోణంలో జరిగినట్లు భావించే ఈ మర్డర్ మిస్టరీ కేసు, సరైన ఆధారాలు లేక మూలనపడిపోతుంది. సరిగ్గా అప్పుడే, అద్వైత అనే ఒక చిన్నారి ఎవరినైతే 'డాడీ' అని పిలుస్తుందో, వారంతా వరుసగా ప్రాణాలు కోల్పోతుంటారు. ఈ విచిత్రమైన కేసును ఛేదించడానికి రంగంలోకి దిగుతుంది పోలీస్ ఆఫీసర్ (వరలక్ష్మి శరత్‌కుమార్). దర్యాప్తు తీవ్రమయ్యే కొద్దీ ఆమె భర్త డాక్టర్ రామ్ (నవీన్ చంద్ర) అసలు స్వరూపం బయటపడుతుంది. అప్పుడు ఆ పోలీస్ ఆఫీసర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంది? ఈ వరుస మరణాల వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటి? మూఢనమ్మకాలు, అవినీతి, కర్మ సిద్ధాంతం చుట్టూ తిరిగే ఈ కథ చివరకు ఎలాంటి ముగింపునకు చేరిందనేదే మిగతా సినిమా.



## మిస్టరీ థ్రిల్లర్‌కు హారర్
## మేళవింపుగా జాక్వెలిన్ చిత్రం?

వైవిధ్యమైన పాత్రల్లో గ్లామర్‌కు నటనను జోడించి.. మరోవైపు కుర్రకారుని ఉర్రూతలూగించే ప్రత్యేక గీతాలతో ఆకట్టుకుంటుంది అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్. ఈ మధ్యే 'వెల్‌కమ్ టు ది జంగిల్'లో కనిపించి ప్రేక్షకుల్ని అలరించింది. జాక్వెలిన్ ఓ హారర్ జానర్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ సినిమాని హిందీ చిత్రం 1964లో వచ్చిన 'వహ్ కౌన్ థీ' మిస్టరీ థ్రిల్లర్ ఆధారంగా రూపొందించనున్నట్లు తెలుస్తోంది. "జాక్వెలిన్ ఓ హారర్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించేందుకు అంగీకరించారు. ఈ సినిమాని భయానక వాతావరణంతో కూడిన ఓ చిన్న గ్రామంలో చిక్కుకున్న అమ్మాయి.. బయటపడడానికి చేసే పోరాటాల చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందనుంది. ఇందులో జాక్వెలిన్‌పై ప్రత్యేక యాక్షన్ ఘట్టాలను తెరకెక్కించనున్నారు. త్వరలోనే ఈ చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నార"ని జాక్వెలిన్ సన్నిహిత వర్గాల సమాచారం.